

# వీధి కుళాయి

**రంగధామ**

"*యస్తా? నిర్మస్తా?" అని రోజూ అడిగే ప్రశ్నే అడిగాను, అమరయ్యగారిని, చదరంగానికి కూర్చుంటూ.*

సాయంకాలం ఆరుగంటలయ్యే సరికి మా అరుగుమీద కుర్చీలు వేసుకుని చదరంగం ఆడుకోవడం, నాకూ అమరయ్యగారికీ అలవాటయిపోయింది. ఆయన రోజూ ఇచ్చే జవాబే ఇచ్చారు. "మస్తు ఆటే ఆడదాం! నువ్వు ఆడే ఆ అంతర్జాతీయ సరళిలో నడిచే నిర్మిస్తు ఆట వట్టి అధర్మమోయ్!" అన్నారు నవ్వుతూ.

నా మనసులోని భావాలు పైకి వెలిబుచ్చలేదు కాని, ఇలా అధర్మం, అధర్మం అంటూనే, మన దేశం పరరాజుల వశమై అన్నాళ్లు బానిసత్వం అనుభవించింది, అని అనుకోకుండా వుండలేక పోయాను. మన భారతీయ పద్ధతిలో ఆడేఆట, శత్రువు యందు చాలా దాక్షిణ్యం ప్రదర్శిస్తుంది అసహాయుడైన రాజును చంపదు. వాడికి ఒక జంతువు నిస్తుంది. ఆఖరుకి మిగిలిన జంతువును చంపదు. ఇది ఈ దేశస్థుల ధర్మబద్ధతను సూచిస్తుంది. కాని అంతర్జాతీయ క్రీడ అలా వుండరు చాలా నిర్దాక్షిణ్యంగా వుంటుంది.

ఇద్దరం వయసులో రెండు తరాలకు ప్రతినిధులం. నాది మూడు పదులు దాటని పరువం. ఆయనది అరవయ్యవ మైలురాయి దాటిన జీవిత వాహనం. ఇద్దరికీ చదరంగమంటే అతి మక్కువ. నేను ఆఫీసు నుంచి రావడమే తడవుగా. ఆయన్ని ఆటకు ఆహ్వానిస్తాను.

మేము ఆట మొదలెట్టేసరికి, మా వీధి కొళాయి వద్ద చిన్న కురుక్షేత్రం అయిపోయి నీళ్లు రావడం బందవడంతో ప్రశాంతత అలుముకుంటుంది. కానీ ఆనాడు నీళ్లు రావడం ఆలస్యమైంది కాబోలు, పోట్లాట ఒకే ఎత్తున తారస్థాయిలో అందుకుంది.

"ఏందబ్బయ్యా! ఏందిది? ఇయ్యాళ వచ్చుద్దో రాదోనని అంటని గడానని, ఆవంచన నా బిందె తీసేద్దామను కుంటున్నా. ఇంతట్లో వచ్చే! నే బింద తీనే లేదాయే, నీదెట్లా వేస్తావు? అని ఒక పల్నాటి పడుచు ఒక కుర్రాణ్ణి ప్రశ్నిస్తోంది, వీధి కొళాయి వద్ద.

"జర్రా వుండమ్మా! నాకీయాళకే, దేర యింది! జల్ది నింపుక పోతాను." అని ఒక తెలంగాణా ఆడమనిషి బ్రతిమాలోంది.

"నే నెప్పటి నుంచో కాచుక్కూచున్నానమ్మోయ్. నా వంతు అవందే నీకు ఇయ్యను ఫో!" అంటున్నాడొక కృష్ణాజిల్లా యువకుడు.

"అసలే ఆలస్యంగా వచ్చిందా;" నాదాకా వస్తుందో రాదో" అని ఒక మర్యాదస్తుడు వాపోతున్నాడు

మా యింటి ముందరే వీధి కుళాయి వుండటంవలన, అక్కడ జరిగే వాద ప్రతివాదాలూ, అరుపులూ, కేకలూ, ప్రొద్దున్నా, సాయంకాలం మాకు బహు చిరాకు కల్గి

స్తాయి. అనేకమంది స్వంత ఇళ్ళల్లో మంచి నీటి కొళాయి లేనివాళ్ళకు అది ఆధారం. పూరిగుడిసెల్లో నివసించేవారికి వాడుకుందికి కూడా నీళ్ళ సప్లై ఈ కొళాయి వలననే కావాలి.

అయితే, ఈ గొడవ ఎందుకు, హాయిగా ఒకరి తరువాత ఒకరు నీళ్ళు పట్టుకుని తమ యిళ్ళకు మోసుకు వెళ్ళవచ్చు గదా అని లని అనిపిస్తుంది గాని, అది జరిగిననాడు, మన దేశం, అభివృద్ధి చెందుతున్న దేశాల కోవ లోంచి, అభివృద్ధి చెందిన దేశాల 'లిస్టు'లోకి వెళ్ళిపోతుంది, అని కూడా అనుకోవచ్చు.

"ఇదంతా జనాభా పెరుగుదల మహాత్మ్యమోయ్" అంటారు అమరయ్యగారు, ఎత్తు వేస్తూనే.

"అవుననుకోండి. కానీ ఇప్పుడైనా మించి పోయిందేముంది, మళ్ళీ మరొక పట్టణ నీటి సరఫరా ప్రణాళిక తలపెట్టి..." అని నేను వాక్యం పూర్తి చెయ్యకుండా, ఆటలో మునిగి పోయాను.

నీటి కొళాయిలు, వెనుక భూమికి మూడడుగుల ఎత్తులో వుండేవి. అవి క్రమంగా, భూమి మట్టానికి వచ్చి, భూమికి అడుగు లోతుకి వెళ్ళాయి మా వీధిలో. దీనికి కారణం, ఈ గుంటూరు మహా పట్టణంలో మొదట నీటి సరఫరా తలపెట్టినప్పుడు జనం తక్కువట. ఇప్పుడు అంతకు రెండింత లయింది కాబట్టి నీరు జనానికి అందటం లేదు.

ఇప్పుడు మా యింటిముందున్న వీధి కొళాయి, భూమికి, తొమ్మిదంగుళాల లోతున వుంది. దానికొక రబ్బరు గొట్టం తొడిగి, భూమిపైన వున్న తమ బిందెలలోకి తెచ్చు కుంటారు. ఆ నీళ్ళు పట్టుకునేవాళ్ళు. ప్రక్కనే మురుక్కాలువ ప్రవహిస్తోంది. వాళ్ళ బాధ చూస్తే జాలి కలుగుతుంది. వింతో ముందుగా, తమ బిందెల్ని వరుసగా పెట్టి, గంటలకొద్దీ పడిగాపులు పడి, ఆ నీరు రాగానే, ఒకరితో ఒకరు పోట్లాడు కుంటూ, వీలైనన్ని బిందెలు నింపుకు పట్టు కెళ్ళాలని చూస్తారు.

ప్రొద్దున్న పిల్లలు చదువుకునే సమయంలో, కొళాయివద్ద పెద్ద పెద్ద కేకలు విన్పిస్తూంటాయి. కాలేజీలో చదువుకుంటున్న ప్రక్కింటి రాము, "అబ్బబ్బబ్బ! ఏమిటీ గొడవ?" అని విసుక్కుంటూంటాడు.

## వీధి కుళాయి

నేను ప్రొద్దున్న మొహం కడుక్కుంటూ వుస్పుడు, వీధి కొళాయివద్ద కలకలం ప్రారంభ మౌతుంది. అప్పటికింకా నీళ్ళు రావుగాని, బిందెలు చేరుతాయి. ఒకరిద్దరు ఆ ప్రాంతంలో తచ్చాడుతుంటారు. ఎదురింటి హనుమాన్లుగారు, కనకయ్యని ప్రశ్నలు వేస్తుంటారు.

"ఏమోయ్! బజార్లోకి మామిడికాయ లొస్తున్నాయా?"

"ఆయ! వస్తన్నాయండి"

"ఏమిటి? అప్పుడే?"

"ఆయ! మరేనండీ. అప్పుడే ఏటండీ! సంవత్సరాది ఇంక రెండువారాలే కదండీ!' అంటాడు తూ. గో. జీ (తూర్పుగోదావరి జిల్లా) కనకయ్య. అతనికి మాట మాటకీ 'ఆయ!' అనడం అలవాటు. ఏదో మిల్లులో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు.

ఒక మినీ యింటర్వ్యూ కుర్రవాణ్ణి నువ్వేమవుదామనుకుంటున్నావ్? అంటే జర్నలిస్టు నౌదామనుకుంటున్నాను అన్నాడు "ఎందుకు? అందులో విశేషం ఏమిటీ?" అంటే "ఏముందీ? నాకు త్రాగటం సర్దా; జర్నలిస్టునైతే ఆ సర్దా తీరుతుంది డిగ్నిఫైడుగా కూడా వుంటుంది" అని అన్నాడు.

కిటికీ దగ్గర నిలబడి గడ్డం చేసుకుంటున్న నా కళ్ళు వాటి పని అవి చేస్తుంటాయి అంటే వీధి కొళాయి దగ్గరకి వచ్చే భామల్ని పరిశీలిస్తూనూ వుంటాయి. వెనక నుంచి మా శ్రీమతి రాకనీ కనిపెడూంటాయి. పెళ్ళానికి తెలిసి పరాయి ఆడదాని వైపు చూడకూడదని ఒక నియమం వుంది కాబట్టి, ఎందుకంటే భార్యని ప్రభుత్వంతో పోలిస్తే పరాయి ఆడదాని అందం పరిశీలించడం, నల్లధనం మీద మక్కువతో పోల్చవచ్చు.

"ఏటి కనకయ్య మావా, కొళాయింకా రాలేదా?" అంటూ వస్తుంది ఒక పాతికేళ్ళ పడుచు. ఆ మనిషికే గనుక 'స్క్రీన్ టెస్టు' ఇస్తే రెండు పిక్చర్లతో 'బీజీస్టార'యిపోదూ, అనిపిస్తుంది. ప్రస్తుతం ఒక చిన్నపాకలో, ఒక రిక్షావాలా ఇలాకాలో వుంటోంది. ఆ మనిషి వున్న కాస్సేపూ. కొళాయి కల కల లాడుతుంది.

"ఎంతసేపు ఆ గడ్డం గీసుకోవడం? స్నానానికి నీళ్ళు తోడాన" అని వెనక నుంచి శ్రీమతి పిలుపు విని గబగబ మొహం కడిగేసుకుని బాత్‌రూములోకి వెళ్ళిపోతూంటాను.

అలా ప్రారంభమైన ప్రభాతం తొమ్మిది గంటలకు కొళాయి నీళ్ళు ఆగిపోవటంతో కాస్త సద్దుమణిగేది. మళ్ళీ సాయంకాలం మా ఆట సమయానికి మొదలు

ఆయనతో ఆ 'మస్తు' ఆడుతున్నంత సేపూ. నా మనసు హిందూదేశ చరిత్ర యొక్క గతంలోనే మెదుల్తుంది.

"అహింసా పరమోధర్మః" అని బోధించింది దేశ సంస్కృతి. అణుబాంబు ప్రయోగమే మా ప్రగతి అని చాటుతోంది నేటి పాశ్చాత్య దేశ రాజనీతి అవకాశమిస్తే, తోటి వారి తల దన్నగలమని దేశంలో సాంకేతిక నిపుణులు స్వాతంత్ర్యం వచ్చాక నిరూపించారు కాని ఈ సమాజం పురోగమిస్తోందా? అన్నది ప్రశ్నగానే ఎందుకు మిగిలింది!

వీధి కొళాయివద్ద జనం పల్చగావున్నారు. ఒక బ్రాహ్మణ వితంతువు తడిగుడ్డలతో, నీళ్ళు పట్టుకుని, నిండిన బిందెతో వెళ్ళిపోతోంది. ఆవిడ వెళ్ళిం తరువాత, ఇద్దరు ఏవో ఆచారాలమీద విసుర్లు విసురుతున్నారు. ఒకావిడ "అవధాన్లుగారి అబ్బాయి హరిజనుల పిల్లను పెళ్ళి చేసుకున్నాడట!" అంది నీళ్ళు పట్టుకుంటూ.

దానికి ఒక నడివయస్కుడైన యువకుడు "ఈ మడులూ తడులూ ఏంటండీ? ఈ కాలపు కుర్రాళ్ళకివి నచ్చక, మరో కులం పిల్లను చేసుకుంటారు" అన్నాడు.

"లోకం అంతటికీ సూర్యోదయం అయింది గాని, అవధానిగారి వంటింట్లో మాత్రం సూర్యోదయం కాలేదు" అని ఒకావిడ విసురు విసిరింది. తక్కినవాళ్ళు నవ్వారు.

క్రమంగా వాళ్ళూ వెళ్ళిపోయారు. మా ఆట నెమ్మదిగా సాగింది. నా మనసులో మాత్రం సామాన్య ప్రజ అనుకునే వాళ్ళు కూడా ఎంత సునిశితంగా ఆలోచిస్తారు? అని ఆశ్చర్యం కలిగింది. ఒక ప్రక్కన విద్యా, విజ్ఞానం విస్తరిస్తున్నా, మరొక ప్రక్క సంఘంలో ఎన్ని అనర్థాలు!

రోజూ, వీధికొళాయివద్ద జరిగే వాగ్వాదాలతోపాటు, అప్పుడప్పుడు వినిపించే సంఘ విమ

ర్ళులు నా ఆలోచనను పెంపొందిస్తూండాలి నా దొక సామాన్య జీవితం! ఇందులో విశిష్టత ఏమీలేదు. నేనుగాని, నా తాతముత్తాతలుగాని ఏమీ గొప్ప పనులు చెయ్యలేదు. నేను కనీసం అవధాన్లుగారి అబ్బాయిలా, కులాంతర వివాహం చేసుకోలేదు. మా వీధిలో చాలా మంది చాలా పనులు, పేపర్లో పేరుఅచ్చయ్యే పనులు చేశారు. నేను మాత్రం అలాంటిది ఏమీ చెయ్యలేదు. నా పెళ్ళికి మా నాన్నగారు పదివేలు కట్నం వసూలు వేశారు. మా ఆవిడ కాస్త నల్లగావున్నా, నేనేం బాధపడలేదు పెద్ద పెద్ద భవంతుల్ని, పూరి గుడిసెలో వాళ్ళు చూసి ఆనందించినట్లు, అందంగా వున్న అమ్మాయిల్ని, దూరంనుంచి చూసి ఆనందించేవాణ్ణి.

మా నాన్న చనిపోయి రెండేళ్ళయింది. అప్పటి నుండి నాలో, ఆలోచనలు విజృంభించాయి. అంతకు ముందు, పగటి కలలు కనడం, నా కొక 'హాబీ' గా వుండేది. కాని ఇప్పుడు అది వట్టి తెలివితక్కువ అనిపిస్తుంది. ఏదైనా చిన్న ఘనకార్యం చేద్దామనిపిస్తూంటుంది. మా నాన్న బ్రతికున్నంతకాలం,

# వీ ధి కు ళా యి

గట్టిగా పదిరూపాయల నోటు ఒక్కసారి ఖర్చుపెట్టడానికి భయంగా వుండేది. ఆయన చనిపోయాక, బాంకులో నానుతున్న డబ్బును, చెరవిడిపించి, ఏదైనా చేద్దామని పిస్తోంది.

కానీ అలా చెయ్యలేనని నాకు తెలుసు. దానికి చాలా తెగింపు కావాలి. నాన్న చనిపోయినా ఆయన ప్రభావం నామీద ఇంకా పోలేదు. మా వీధికొళాయి రోజు రోజుకీ అధ్వాన్నంగా తయారవుతూంటే నాకు మంచి ఆలోచన వచ్చింది. దాన్ని నేను ఎందుకు బాగుచేయించకూడదూ? దానిచుట్టూ గొయ్యి తవ్వించి సిమెంటు వేయించి మెట్లు పెట్టించి అందరూ శుభ్రమైన నీళ్ళు పట్టుకునే లాగ ఎందుకు చెయ్యకూడదు? కనీసం నలుగురూ ఫలానా రంగనాధంగారు వీధి కొళాయి బాగు చేయించారు అని చెప్పుకుంటారు.

నేను కనే పగటికలలో నేను అనేక ధర్మ కార్యాలు చేస్తున్నట్టు కలలుకంటూ ఉంటాను. కనీసం ఈ పనైనా పగటికలలా కాకుండా యదార్థమైతే బాగుండుననుకోసాగాను.

ఎదురింటి హనుమాను గారు కనకయ్యతో "ఈ కొళాయి ఒక 'న్యూసెన్సు' అయిపోయిందోయ్. దీనిని మునిసిపల్ వారితో చెప్పి కట్టించాలి." అంటున్నారు ప్రొద్దున్నే.

"అయ! ఏటయిందండి. మళ్ళీ నీళ్ళు పార్లిపోతున్నాయండి?" అని కనకయ్య ప్రశ్నించాడు.

"అవునోయ్! ఆ రబ్బరు గొట్టం ఊడిపోయుంటుంది."

"ఆయ!" అన్నాడు కనకయ్య దిగులుగా.

ఈ సంభాషణ విన్న కొద్ది రోజులకే హనుమాన్లుగారు ఈ కొళాయి వెంట నీరు పార్లి వీధంతా బురదవుతోంది. అని మునిసిపల్ వారికి ఫిర్యాదు చేశారని తెలిసింది.

ఒకవేళ మునిసిపల్ సిబ్బందే నే చెయ్యా అనుకున్న పని చేస్తుందేమోనని ఆశించాను.

అటువంటి సూచనలేమీ కన్పించలేదు.

"పోనీ మన వీధిలోని వాళ్ళుమంతా చందా లేసుకుని బాగుచేయిస్తే?" అని హనుమాను గారిని ప్రశ్నించాను.

"అబ్బే లాభంలేదండీ. దానికి మునిసిపాలిటీవారి 'పర్మిషన్' కావాలి. చాలా మంది చుట్టూ తిరగాలి. ఈ బాధలు మనం పడ లేము అని హనుమాన్లుగారు నా సూచన కొట్టిపారేశారు.

ఆయన అలా తోసిపారెయ్యడంతో నాకూ అది సుసాధ్యంలా కనిపించలేదు. గాని మనసులో మండిపోయింది ఇలా ప్రతి మంచి ప్రయత్నానికీ, 'అబ్బే! లాభం లేదండీ' అనే వారి వలననే, సమాజం పురోగమించటం లేదనిపించింది.

అలాగే మరికొన్నాళ్ళు గడిచాక, ఒకరోజు ప్రొద్దున్నే మునిసిపాలిటీవారి 'మెకానిక్కు' కాబోలు వచ్చి ఆ కొళాయి వచ్చే గొట్టానికి మూత బిగించి వెళ్ళిపోయాడు. ఇక ఆ గొట్టం నుంచి నీళ్ళు రావు. మా యింటి ముందు గోల తగ్గిపోయింది.

నాలుగయిదు రోజులు అలా, యింటి ముందు నిశ్శబ్దం తాండవించేసరికి, నాకు బలే చిరాకేసింది. ఇక్కడ నీళ్ళు పట్టుకునే వాళ్ళంతా ఏమయ్యారు? వాళ్ళంతా ఎక్కడికి పోతున్నారు? ఎంతదూరం పోతున్నారో ఏమో!

అమరయ్యగారిని కదిపాను, "ఏ వం డీ

# యు వ త రం

మద్రాసు విశ్వవిద్యాలయం ఎం.ఎ. పరీక్షల్లో ప్రథమురాలిగా ఉత్తీర్ణురాలై బొబ్బిలి మహారాజావారి స్వర్ణపతకాన్ని అందుకొన్న కుమారి నిడుమోలు జయశ్రీ ఎం. ఎ. లోనే ఇంకా రంగయ్యచెట్టి ప్రైజ్, జవహర్‌లాల్



నెహ్రూ మెమోరియల్ ఫండ్ అవార్డు లాంటి పతకాలను పొందడమే కాక అది వరకు బి. ఎ. లో కూడా స్వర్ణ పతకం పొందిన తెలివైన విద్యార్థిని.

"కథలు చదవడం, వ్రాయడం నా హాబీలు. చెన్నపురి ఆంధ్ర విద్యార్థి సమితి వారు నిగ్రహించిన వ్యాసరచన, కథానికల పోటీల్లో ప్రథమ బహుమతులను, నటుడు శోభన్‌బాబు ద్వారా అందుకున్నాను" అని చెప్పింది. "రాజకీయాల్లో తనకేమాత్రం ప్రవేశం లేదుట" ఐతే వోటింగ్ అర్హతను యిప్పుడే సంపాదించుకున్న ఈ అమ్మాయి శ్రీమతి ఇందిరాగాంధీ అంటే ఎంతో యిష్టమన్నది. పేపరు చదివినా, అందులో కూడా ముందు 'ఎడ్యుకేషనల్ కాలమే' చదువుతుంది తర్వాతే ఏదయినా. "సినిమాలు చూట్టంమీద సరదాలేదు. ఫ్రండ్స్ బలవంతం చేస్తే వెళ్తాను. నాకు నచ్చిన సినిమా జ్యోతి" అంది. తరచు లైబ్రరీలకు వెళ్ళి "సబ్జక్టు" మీది పుస్తకాలు చదివే అలవాటుంది. కాలక్షేపానికి నవలలు చదవడం, చదరంగం ఆడటం చేస్తూంటుంది. ధరలు పెరగటానికి కారణం వ్యాపారస్తులు వారితో పాటు కొందరు ప్రజలు అని నమ్ముతున్న జయశ్రీ ప్రస్తుతం "ఎం. ఫిల్." చేస్తున్నది. సో... ఆ తరువాత లెక్చరర్ అవుతుందన్న మాట. —సు.

నలుగురికి పనికొచ్చే వీధికొళాయి మూత పడింది కదా వీధిలో ఎవరికీ చీమ కుట్టినట్లు యినా లేదేం." అన్నాను ఆయనతో.

"ఆ! పోనిస్తూ గోల తగ్గింది అదే చాలు." అన్నారాయన.

"అయ్యా! అది ఆకలిగోల, దారిద్ర్యపు గోల, అది అంత సులభంగా తగ్గదు. ఆ గోల తగ్గాలంటే అందరికీ అన్నం, నీళ్ళూ ఇల్లూ వాకిలి అమరాలి. మనింటి ముందు తగ్గిందనుకుంటే చాలదు. మన వూళ్ళోనే తగ్గాలి మన దేశంలో తగ్గాలి..."

ఆయన పెద్దగా నవ్వారు. "భేష్! ఉపన్యాసం బాగుంది కాని నీ మంత్రికి కాపు లేదు చూస్కో" అన్నారు.

నా దృష్టి ఆట మీదకి మళ్ళింది. అమరయ్య గారిలో సంస్కారం లేదు అనుకున్నాను మనసులో.

మా యింటి ముందు వీధి కొళాయి బాగుచేయించాలన్న నా కోరికకు మరికొద్ది రోజుల తరువాత పూర్తిగా సమాధి కట్టబడింది. ఎందుకంటే ఆ కొళాయి వున్న గొయ్యి మట్టితో పూడ్చబడింది.

రోజులు మామూలుగా గడుస్తున్నాయి. మా చదరంగం ఆట కొన్నాళ్ళు మామూలుగానే సాగింది. తరువాత అమరయ్యగారి అనారోగ్య కారణంగా ఆగిపోయింది.

# వీధి కుళాయి

వీధిముందు మునుపు వినుకున్న గోల లేకపోవడం నాకెందుకో విచారం కల్పించింది. 'ఎవరూ పట్టించుకోరేం?' అని బాధ కలిగింది. ఈ స్తబ్దతా, ఈ నిశ్చేష్టతా పోవాలి అని పగటి కలలు కంటూండే వాడిని.

నా చదరంగానికి మరో మిత్రుడు దొరికాడు. అతను హనుమాన్లుగారి తమ్ముడు భావన్నారాయణ. అతనికి చదరంగంలో మహా ఆసక్తి. అతన్ని ఒకనాడు ఆటకి పిల్చాను

"నిర్మిస్తా? మస్తా?" అని అతను నన్నడిగాడు.

"నీ యిష్టం" అన్నాను.

"ఇంటర్నేషనల్ గేమ్" ఆడదాం సార్. ఆ మస్తాట వర్త్ జిడ్డు ఆట సార్" అన్నాడు.

నాలో నేను నవ్వుకున్నాను. పాశ్చాత్యుల దగ్గరనుంచి నేర్చుకోవలసినవి ఎన్నోఉన్నాయి. అందులో ఈ ఆటలో ఈ పద్ధతి ఒకటి.

మళ్ళీ మామూలుగా రోజూ మా చదరంగం ఆట సాగిపోయింది. కాని ఈ ఆటలో నా ఉత్సాహం అంతగా పెరగలేదు. మరీ టపీటపీమని జంతువుల్ని చంపేసుకోవడం ఎక్కువ.

అయినా కాలాన్ని వృథా చెయ్యటానికింకో మార్గం దొరకలేదు పగటి కలలు కంటూండడం చదరంగం ఆడటం ఇవే నా 'హాబీలు' అయ్యాయి.

వీధిలో కొళాయి లేకపోవడంవల్ల గోల ఎక్కువలేదు. కాని ఆ ప్రదేశం చూసి నప్పుడల్లా ఏదో తప్పుచేసినవాడిలా బాధపడేవాణ్ణి.

వర్షాకాలం వచ్చింది. రోడ్లు మోకాలిలోతు నీళ్ళలో మునిగాయి మా ఆరేళ్ళబుజ్జిగాడు పక్కింటి ఆరేళ్ళ పాపాయితో కలిసి కాగితం పడవలుచేసి ఆ నీళ్ళమీద వదలి చప్పట్లు కొట్టి సంతోషిస్తున్నారు.

ఈ ఋతువు మార్పులు సృష్టించిన భగవంతుడికి జోహారు అర్పించుకున్నాను: జీవితంలో మార్పులలా యీ ఋతువుల మార్పు ఎంతో చైతన్యం తీసుకొస్తాయి, మనిషి జీవితంలో.

వర్షాలు కొంచెం తగ్గగానే ఒకనాడు నేను ఆఫీసునుంచి తిరిగివచ్చి గుమ్మంలో అడుగు పెడ్తుంటే ఒక అపూర్వమైన దృశ్యం మా యింటిముందు కన్పించింది.

మా బుజ్జిగాడు, పక్కింటి పాపాయి సహాయంతో ఒక అడుగు ఎత్తుగల చిన్న పూల చెట్టును భూమిలో పాతుతున్నాడు. వాడి పరిశ్రమ చూస్తుంటే నా కాశ్చర్యం వేసింది. అట్టకొడతో మట్టి తవ్వి ఎత్తున్నాడు. పాపాయి ఆ మట్టి అవతల పారవేస్తోంది. ఇద్దరి మొఖాలు చెమటతో తడిసిపోయాయి. వాళ్ళు సరిగ్గా మునుపు వీధి కొళాయి వున్న చోటునే ఆ మొక్క పాతు తున్నారు.

"అక్కడ పాతుతున్నారేంట్రా?" అని అడిగాను.

దానికి వాడు సీరియస్‌గా పోజు పెట్టి, "మరేం, నాన్నా! దానికి నీళ్ళు పొయ్యక్కర లేదుగా" అన్నాడు"

"కొళాయినీళ్ళన్నీదానికే." అందిపాపాయి.

నాకు నవ్వొచ్చింది. "బావుంది." అనుకుంటూ లోపలికి వెళ్ళాను.

"మనవాడి వనమహోత్సవం చూశారా?" అంది,

"ఆ!"అన్నాను.మెల్లగా ఆలోచిస్తూ. ఆ చెట్టు పెద్దదై, బోలెడు పూలుపూసి.పచ్చగా, ఇంటి ముందు కలకల లాడుతూ వుంటే ఎంత బాగుంటుంది. ఆ పూలు కోసుకోడానికి కూడా జనం ఎగబడుతారేమో.మళ్ళీ వీధిలో గోల పెరగచ్చు లనుకుని.ఒక చిన్న నిట్టూర్పు విడిచాను.

